జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 284 విశాఖపట్నం ఆదివారం 11 జూన్2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.


ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## టిడిపి 'పోలవరం' పర్యటనను అడ్డుకోవడం సరికాదు : సిపిఎం



విజయవాడ : పోలవరం డ్యాం పర్యటనకు వెళుతున్న తెలుగుదేశం ప్రతినిధి వర్గాన్ని అడ్డుకోవడాన్ని సిపిఎం ఖండించింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. టిడిపి ప్రతినిధి వర్గాన్ని అడ్డుకోవడంతో ప్రభుత్వం ఏదో తప్పు చేసి, దాస్తున్నదన్న భావం ఏర్పడుతుందని తెలిపారు. అడ్డుకోవడం వల్ల ప్రజల్లో అనుమానాలు పెరుగుతాయని పేర్కొన్నారు. డ్యాం నిర్మాణంలో లోపాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని తెలిపారు. పోలవరం డ్యాం నాణ్యతపై వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలను పోలవరం డ్యాం పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వమే తీసుకొని వెళ్ళి నిపుణులతో వివరించాలని కోరారు. ప్రజల్లో వున్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. డ్యాం నాణ్యతపై ఇంజనీరింగ్ నిపుణులతో కమిటీ వేసి పరిశీలన చేయించాలని వి శ్రీనివాసరావు కోరారు.

# మా సమస్యల్ని పరిష్కరిస్తేనే ఏషియన్ గేమ్స్‌లో పాల్గొంటాం

## రెజ్లర్ సాక్షి మాలిక్



సోనిపట్ : కేంద్ర ప్రభుత్వం తమ సమస్యల్ని పరిష్కరిస్తేనే తాము ఏషియన్ గేమ్స్‌లో పాల్గొంటామని.. లేకపోతే పాల్గొనబోమని ప్రముఖ రెజ్లర్ సాక్షి మాలిక్ స్పష్టం చేశారు. హర్యానాలోని సోనిపట్‌లో ఖాఫ్ నేతలతో శనివారం సాక్షి మాలిక్, బజరంగ్ పునియాతో సహా మిగతా రెజ్లర్లు 'మహా పంచాయత్'ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షి మాలిక్ మీడియాతో మాట్లాడుతూ.. 'మేము ప్రతిరోజు ఎంత మానసిక వేదనను అనుభవిస్తున్నామో మీరు (కేంద్ర ప్రభుత్వం) అర్థం చేసుకోవడం లేదు. మా సమస్యల్ని పరిష్కరిస్తేనే ఏషియన్ గేమ్స్‌లో పాల్గొంటాం. లేకపోతే ఈ గేమ్స్‌ని బహిష్కరిస్తాం' అని ఆమె అన్నారు.కాగా, ఈ మహాపంచాయత్‌లో రెజ్లర్లు ఖాప్ నేతలతో ప్రభుత్వంతో జరిపిన చర్చల వివరాలను పంచుకోనున్నారని ఈ సందర్భంగా పునియా చెప్పారు. బుధవారం కేంద్ర మంతి అనురాగ్ ఠాకూర్‌తో ఐదుగంటలపాటు జరిగిన ఈ సమావేశంలో బ్రిజ్‌భూషన్‌ని అరెస్టు చేసేవిషయంపై ఠాకూర్ తమకి హామీ ఇవ్వలేదని మాలిక్ అన్నారు. జూన్ 15 లోగా విచారణ జరిపిస్తామని మాత్రమే ఠాకూర్ హామీ ఇచ్చారని.. 'జూన్ 15 తర్వాత బ్రిజ్ భూషన్‌ను అరెస్టు చేయకపోతే.. మళ్లీ నిరసన ఎక్కడ ప్రారంభించాలో ఈ మహాపంచాయత్‌లో చర్చించుకోనున్నాం' అని ఆమె అన్నారు.

## అవినాష్ రెడ్డిని ఏడు గంటల పాటు విచారించిన సిబిఐ..



హైదరాబాద్: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎనిమిదో నిందితుడైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణ ముగిసింది. దాదాపు 7 గంటలపాటు అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా విచారించారు. వైఎస్ వివేకా హత్యకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించి వాంగ్మూలం నమోదు చేసున్నారు.. కాగా, అవినాష్ రెడ్డిని ఇటీవల అరెస్టు చేసిన సీబీఐ.. రూ.5 లక్షల చొప్పున రెండు పూచీకత్తులు తీసుకొని వెంటనే విడుదల చేసిన సంగతి తెలిసిందే. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ గత నెల 31న హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గత శనివారం (3న) సీబీఐ కార్యాలయంలో అవినాష్‌రెడ్డి విచారణకు హాజరైన క్రమంలోనే అరెస్ట్, విడుదల జరిగాయి. అలాగే ప్రతి శనివారం సిబిఐ విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి శనివారం అవినాష్ సిబిఐ విచారణకు హాజరవుతున్నారు..

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వడగాడ్పులు, భానుడి భగభగల నుంచి ప్రజలకు ఉపశమనం కలగనుంది. నిన్న కొన్ని ప్రాంతాలలో వర్షాలు కురవగా, ఈరోజు , రేపు ఉభయ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలలో వర్షాలు పడనున్నట్లు పేర్కొంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో 2 రోజుల పాటు మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని, మరోవైపు ఏపీలోని కోస్తా, రాయలసీమ ప్రాంతల్లో ఈనెల 25 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

## ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సుప్రియా సూలే, ప్రఫుల్ పటేల్..

### ప్రకటించిన శరద్ పవార్

ముంబై: మహారాష్ట్రకు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ శనివారం కీలక ప్రకటన చేశారు. తన కుమార్తె, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, పార్టీ ఉపాధ్యక్షుడు ప్రఫుల్ పటేల్‌ను ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా వెల్లడించారు. 1999లో పీఏ సంగ్మాతో కలిసి ఎన్సీపీని ఏర్పాటు చేసిన శరద్ పవార్, ఆ పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. గతంలో పార్టీలో తిరుగుబాటుకు ప్రయత్నించిన మేనల్లుడు, ఎన్సీపీ కీలక నేత అజిత్ పవార్ సమక్షంలోనే శరద్ పవార్ ఈ విషయాన్ని వెల్లడించారు.కాగా, శరద్ పవార్ గత నెలలో ఎన్సీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. శరద్ పవార్ రాజీనామాను తిరస్కరించడంతోపాటు ఎన్సీపీ అధ్యక్షుడిగా కొనసాగాలని సూచించింది. పార్టీ నేతలు నచ్చజెప్పడంతో శరద్ పవార్ తన మనసు మార్చుకున్నారు. ఎన్సీపీ అధ్యక్షుడిగా కొనసాగేందుకు అంగీకరించారు. అయితే పార్టీ వారసుల అంశంపై చర్చకు ఇది దారి తీసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సుప్రియా సూలే, ప్రఫుల్ పటేల్‌ను శరద్ పవార్ ప్రకటించారు.



# సముద్ర సరిహద్దులు ఇక పక్కా...



అమరావతి, : ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారుల మధ్య తరచుగా సముద్రంలో యుద్ధం జరుగుతోంది. తమిళ జాలర్లు సరిహద్దు దాటి ఏపీ పరిధిలోకి ప్రవేశించి విలువైన మత్స్య సంపదను దోచుకెళ్తున్నారు. హైస్పీడ్ బోట్లతో తడ నుంచి బాపట్ల వరకు సముద్రంలో వేటాడి భారీగా చేపలను సరిహద్దు దాటించేస్తున్నారు. ఇలా పరిధి దాటి వేటకు వచ్చిన ప్రతిసారి రెండు రాష్ట్రాల జాలర్ల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. అనేక సందర్భాల్లో మత్స్యకారుల విలువైన ప్రాణాలతో పాటు ఖరీదైన వేట సామగ్రిని కూడా నష్టపోవాల్సి వస్తోంది. సంవత్సరాల తరబడి సముద్ర తీరాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఏపీ మత్స్యకారులు ఎదుర్కొంటున్న పై సమస్యను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబులకు ఆ బాధ్యతలు అప్పగించారు. వీరు ఒకట్రెండు రోజుల్లో ప్రత్యేక సమావేశమై సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకోబోతున్నారు. తమిళ జాలర్లు పరిధి దాటకుండా చట్టపరంగా చర్యలు కూడా తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అవసరమైతే తమిళనాడు ప్రభుత్వంతో కూడా చర్చలు జరిపి ఆ రాష్ట్ర మత్స్యకారులు ఏపీ పరిధిలోకి రాకుండా సముద్రంలో పటిష్టమైన పరిధిని ఏర్పాటు చేయబోతున్నారు. అందుకోసం సోమవారం కీలక సమావేశం కూడా జరగనుంది.

**జాలర్ల సరిహద్దు వివాదంపై దృష్టి**

ఏపీ పరిధిలో సుమారు 1075 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. వాటి పరిధిలో సుమారు 10 జిల్లాలకు సంబంధించిన 500కు పైగా మత్స్యకార గ్రామాలు జీవనం సాగిస్తున్నాయి. పొరుగున ఉన్న తమిళనాడు తడ సరిహద్దు ఆ రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు తడ అవతలి వరకే చేపల వేటను చేపట్టాలి. అయితే కొంతమంది మత్స్యకారులు హైస్పీడ్ బోట్లతో భారీ వలలు విసురుతూ ఏపీ పరిధిలో మత్స్య సంపదు దోచుకెళున్నారు. తరచుగా వారు పరిధి దాటి వస్తుండడంతో నెలలో రెండు మూడు సందర్భాల్లో రెండు రాష్ట్రాల జాలర్ల మధ్య సముద్రంలోనే యుద్ధం జరుగుతుంటుంది. కొంత మంది మత్స్యకారులైతే బోట్లతో ఢీకొడుతుంటారు. దీంతో గతంలో అనేక సందర్భాల్లో పలు వురు మత్స్యకారులకు గాయాలు కాగా, మరి కొంతమంది సముద్రం లో పడి ప్రాణాలు కూడా కోల్పోయారు . ఘర్షణలు జరిగే సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి తమిళ జాలర్లను అదుపులోకి తీసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో తమిళ జాలర్లు అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన వేట సామగ్రితో ఏపీ పరిధిలోకి దూసుకొస్తున్నారు. ఈ ప్రాంత జాలర్లు వారిని అడ్డుకునే లోపే హైస్పీడ్ సామగ్రిని తమ వేటను పూర్తి చేసుకుని తమిళనాడు సరిహద్దులోకి వెళ్లిపోతున్నారు. ఇలా వెళ్లిన ప్రతిసారి సరిహద్దులో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. మత్స్యకారులు కూడా రోజుల తరబడి సముద్రంలోనే ఉండి ఆర్థికంగా కూడా నష్టపోవాల్సి వస్తోంది. విషయం తెలుసుకున్న సీఎం జగన్ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించి ఏపీ మత్స్యకారులకు పూర్తిగా అండగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

**సమస్య పరిష్కరించేందుకు రంగంలోకి దిగిన ఏపీ ప్రభుత్వం**

ఏపీ మత్స్యకారుల సమస్యను పరిష్కరించడంతో పాటు సముద్రంలో చేపల వేటను చేపట్టే మత్స్యకారులకు విలువైన వేట సామగ్రిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

(మిగతా 2లో..)

జై భీమ్

మీరేంతో మీకంత - మేమేంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs

నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని అఖిలపక్షాల భేటీ

### అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం

### అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



పల్నాడు జిల్లా నరసరావుపేట.జూన్ 10.(ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట సిపిఐ పార్టీ కార్యాలయంలో అగ్రి గోల్డ్ బాధితులు,ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలతో కలిపి అఖిల పక్షభేటి 10.06.2023 ఉదయం 11 గంటల సమయంలో నిర్వహించారు. నరసరావుపేట సిపిఐ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... 9 సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న సిపిఐ నాయకులను అభినందించాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ రెడ్డి అడ్డగించారని ,తెలుగుదేశం పార్టీలో నేతలు అగ్రిగోల్డ్ భూములు కొట్టేయాలని చూశారని తప్పుడు ప్రచారం చేశారు అని ఆరోపించారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి అధికారంలోకి వచ్చాక చిల్లర విదిల్చి,అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు.అగ్రిగోల్డ్ బాధితులకు సమస్యలు కోసం చంద్రబాబు నాయుడు అఖిలపక్షం ఏర్పాటు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దున్నపోతు మాదిరిగానే చలనం లేకుండా ఉదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో చిత్తశుద్ధితో అఖిలపక్షం ఏర్పాటు చేసి అగ్రిగోల్డ్ భాదితుల సమస్యలు విని పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని నవతరంపార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.సామాన్య,మధ్యతరగతి కుటుంబాలు దాచుకున్న అగ్రిగోల్డ్ ప్రీమియం 3000 కోట్లు తిరిగి చెల్లించడం ప్రభుత్వానికి పెద్ద విషయం కాదని అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పై జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బాధితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. 93 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఇబ్బందులు పడుతుంటే జగన్ రెడ్డి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని జగన్ రెడ్డి,ఎమ్మెల్యేలు మాఫియాతో ప్రజాధనాన్ని దోచుకోవడంలో బిజీగా ఉన్నారని ఎద్దేవ చేశారు. 40వేల కోట్ల రూపాయల ఆస్తులు అగ్రిగోల్డ్ కు ఉంటే కేవలం7 వేల 500 కోట్ల రూపాయల అప్పు మాత్రమే అగ్రిగోల్డ్ కు ఉందని, ప్రభుత్వం అగ్రిగోల్డ్ ఆస్తుల టేకోవర్ కోసం ముందుకు వస్తే సమస్య పరిష్కారం పెద్ద కష్టం కాబోదన్నారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు,అగ్రిగోల్డ్ వెల్ఫేర్ కమిటీ నేతలు మంత్రు నాయక్, కేతవత్ లక్ష్మీ భాయ్, తిరుపతి రావు, నరసరావుపేట కాంగ్రెస్ ఇన్-ఛార్జ్ అలెగ్జాండర్ సుధాకర్,సిపిఐ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు,శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య,చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఎమ్ రాధాకృష్ణ, లోకసత్త పార్టీ రాష్ట్ర నేత ఎమ్ భాను ప్రసాద్,పట్టణ మాజీ కౌన్సిలర్ కొర్నేపాటి సంజీవ్ రావు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవం..

## పట్టాభి రాముని విగ్రహ ప్రతిష్ట

**భక్తజనంతో కిక్కిరిసిన అచ్యుతాపురం గ్రామం**
**మార్మోగిన వేదమంత్రాలు రామనామ స్మరణ**
**ఆలయాన్ని దర్శించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల**



గోకవరం ప్రజా పాలన జున్ 10: గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పట్టాభిరాముని విగ్రహ ప్రతిష్ట శనివారం ఉదయం ఏడు గంటల 34 నిమిషాలకు అంగరంగ వైభవంగా కోలాహలంగా జరిగింది. ఉదయం నుండి వేద పండితులు సముద్రాల శ్రీమన్నారాయణచార్యులు, ఎస్ టి పి శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు, నేతి ఫణి కుమార్ శర్మ తదితర స్వాముల మంత్రోచ్ఛరణతో శనివారం ఉదయం నుండి నిత్య హోమములు, మహా పూర్ణాహుతి, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా కుంభ సంప్రోక్షణ, స్వామివారి ప్రధమ నివేదన, అర్చన అనంతరం సర్వదర్శం జరిగింది. ఈసందర్భంగా లోకకళ్యాణార్థం స్వామివారి శాంతి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రమూర్తి వారి దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అచ్చుతాపురం రామాలయానికి సమర్పించారు. గుమ్మడిదొడ్డి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ధర్మకర్త పులగం కృష్ణమూర్తి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు మంగళ సూత్రాలు పట్టాభిరామునికి అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు దాతలు సహకారంతో విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతుల నెహ్రూ స్వామివారిని దర్శించి పూజలు చేశారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి నాయకులు సుంకర వీరబాబు, పాటి రాంబాబు, గ్రామ సర్పంచ్ బత్తుల వెంకటరామకృష్ణ, జాజుల రామకృష్ణ, సోడసాని వెంకటేష్, గెడ్డం హరిప్రసాద్, బొద్దపు ప్రసాద్, గుమ్మళ్ళదొడ్డి గ్రామ నాయకులు శరకణం మురళి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రాల రత్నాజీరావు వివిధ పార్టీల నాయకులు, గ్రామానికి చెందిన ఆడపడుచులు ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులు ప్రతిష్ట సందర్భంగా గ్రామానికి చేరుకున్నారు. వేలాది మంది భక్తులు ఈ ప్రతిష్ఠా మహోత్సవాలకు హాజరు కావడంతో గ్రామం జనంతో కిక్కిరిసింది. ముప్పిడిశెట్టి బ్రహ్మాజీ దంపతులు, కొత్తపల్లి సత్యనారాయణ దంపతులు, అయినాల సత్య రామకృష్ణ దంపతులు, బొద్దపు చంద్రరావు దంపతులు పీటలపై కూర్చుని స్వామివారి ప్రతిష్ట మహోత్సవాల పూజలు నిర్వహించారు.

## వైసిపి ఎమ్మెల్యే పార్ధసారథికి గుండెపోటు




విజయవాడ -మాజీ మంత్రి, పెనుమలూరు వైసీపీ ఎమ్మెల్యే పార్ధసారథి గుండెపోటుకు గురయ్యారు. దీనితో ఆయనను కుటుంబసభ్యులు హుటాహుటీన అశోక్ నగర్ లోని టాప్ స్టార్ హాస్పిటల్ కు తరలించారు. ఎమ్మెల్యేకు పరీక్షలు చేసిన వైద్యులు యాంజియోగ్రామ్ చేసి స్టంట్ వేశారు. ప్రస్తుతం పార్ధసారథి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పార్ధసారథిలో గుండెపోటు రావడంతో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా ఆసుపత్రికి చేరుకుంటున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కుంటున్నారు..

## దోపిడీ ఎన్ని రకాలుగా చేయొచ్చో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త దారులు చూపిస్తా ఉంది : గాదె



సత్తెనపల్లి ప్రజాపాలన : గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు గారు మాట్లాడుతూ జనసేన పార్టీ గతంలో చెప్పినట్టుగానే రాష్ట్రంలో ఇసుక దోపిడీ విపరీతంగా జరుగుతుందని, దానికి నిదర్శనంగానే ఈరోజు కడప జిల్లాలో నారాయణరెడ్డి అనే వ్యక్తి దగ్గర ముఖ్యమంత్రి గారి సమీప బంధువు వీరారెడ్డి అనే వ్యక్తి వల్లూరు మండలం ఆది నిమ్మాయపల్లి వద్ద ఇసుక రీచ్ ఇప్పిస్తామని చెప్పి సుమారు 81 లక్షల రూపాయలు తీసుకోవడం జరిగింది.కాని తర్వాత అక్కడ రీచ్ లేదని తెలుసుకొని డబ్బులు వెనక్కి మని అడగ్గా ఎవరు చెప్పినా డబ్బులు ఇవ్వను నీకు దిక్కున్న చోట చెప్పుకొ అని చెప్పడంతో ఆత్మహత్యాయత్నం చేశారని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో ఇసుక మొత్తం JAYPEE వెంచర్స్ కి అప్ప చెప్పామని చెప్పి జిల్లాకు ఒక అధికార పార్టీ నాయకుడికి అప్పచెప్పి వందల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. Jaypee అనేది డొల్ల కంపెనీ అని, ఎన్నిసార్లు అడిగినా ఆ కంపెనీ ప్రతినిధులు గాని, వైసిపి నాయకులు గాని ఆ కంపెనీ గురించి మాట్లాడలేదు. దీని అర్థం జేపీ కంపెనీ అంటే జగన్మోహన్ రెడ్డి గారి డొల్ల కంపెనీ అని చెప్పి తెలియజేశారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి ఎన్ని విధాలుగా దోచుకోవాలో అన్ని రకాలుగా దోచుకుంటూ దోపిడీలో సరికొత్త దారులు చూపిస్తా ఉంది. అలాగే పెరిగిన కరెంటు చార్జీలు, బస్ చార్జీలు, పెట్రోల్ రేట్లపై సమాధానం చెప్పలేం ప్రభుత్వాన్ని కొరగా సంబంధం లేని వ్యక్తులు వచ్చి ప్రభుత్వ విషయాలు మాట్లాడతారని, ప్రభుత్వ విషయం మాట్లాడాల్సిన ప్రజా ప్రతినిధులు సంబంధం లేకుండా మాట్లాడుతారని తెలియజేశారు. అలాగే వైసిపి 99.5% హామీల అమలు చేశామని అసత్య ప్రచారం చేస్తుందని, నిజంగా మీరు అమలు చేస్తే ఏ విధంగా అమలు చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.అలాగే ఈ నెల 14వ తేదీన పవన్ కళ్యాణ్ గారు వారాహి యాత్ర ప్రారంభిస్తున్నారని ప్రతి నియోజకవర్గంలో అనాదిగా పేరుకుపోయిన ప్రతి సమస్యను ప్రజల ముందు పెడతామని అలాగే ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గ నుంచి వారాహి యాత్రలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున జన సైనికులు సమాయత్తమవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, 47 వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, గుంటూరు నగర కార్యదర్శిలు తన్నీరు గంగరాజు, నెల్లూరు రాజేష్, డివిజన్ ప్రెసిడెంట్లు మధులాల్, దాసరి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి సాయి, బిసబత్తుని సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటనలకే పరిమితమైన ఇంటి స్థలాల పంపిణీ ఎక్కడ? : జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి



గోకవరం, ప్రజా పలన జూన్ 10: అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పిన వైయస్సార్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాలన ముగిస్తున్నప్పటికీ ఇండ్ల స్థలాల పంపిణీ జరగలేదని జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి సుబ్బారావు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన గోకవరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలలో ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, గద్దెనెక్కి నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ మండల కేంద్రమైన గోకవరంలో లబ్ధిదారులకు ప్రభుత్వం ఇప్పటికీ ఇండ్ల స్థలాలు పంపిణీ ఎందుకు చేయలేదని జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి సుబ్బారావు ప్రశ్నించారు. గోకవరం గ్రామంలో ప్రజలను పక్క పంచాయితీలకు తరలించే విధంగా ఇండ్ల స్థలాల పంపిణీలో కుట్ర జరుగుతుందని తమకు సమాచారం రావడం జరిగిందని సుబ్బారావు అన్నారు. అదే నిజమైతే గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం జనసేన పార్టీ నిత్యం ప్రజలకు అండగా నిలిచి ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందన్నారు. ఇండ్ల స్థలాల పంపిణీ విషయంలో గోకవరం గ్రామ ప్రజలను విభజించవద్దని అధికారులను కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరం గ్రామం ఇప్పటికే ఎన్నో విషయాల్లో వెనకబడి ఉన్నదని, గ్రామాన్ని అభివృద్ధిలో ఇంకా వెనకబడేలా చేయొద్దని, గ్రామ అభివృద్ధి పై కుట్రపూరిత రాజకీయాలు చేయడం తగదని ఆయన సూచించారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి పై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతున్నట్లు దోసపాటి సుబ్బారావు పిలుపునిచ్చారు.

### బాపట్ల నియోజకవర్గ దివాంగుల విభాగం మండల స్థాయి అధ్యక్షులు నియామకం



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 10ఈ రోజు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలమేరకు బాపట్ల నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం పట్టణ, మండలాల నూతన కమీటీల అధ్యక్షుల పేర్లు జాబీతాలను పూర్తిచేయటం జరిగిందని బాపట్ల జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దివ్యాంగుల విభాగాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శాసన సభ్యులు కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగుల కమీటీల ఏర్పాటుకు కృషిచేశారని,ఈ నూతన దివ్యాంగుల కమిటీ లలో బాపట్ల పట్టణ అధ్యక్షులుగా సలగల కుమార్ ,బాపట్ల మండల అధ్యక్షులుగా కుక్కల సుబ్బారెడ్డి, కర్లపాలెం మండల అధ్యక్షులు మద్దిబోయిన శ్రీనివాసరావు,పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్ లను ఎన్నుకున్నుకోవటం జరిగింది అన్నారు.

## ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి వచ్చింది

**ఈ ముఖ్యమంత్రి అసమర్థత వల్లే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 10: జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల విద్యుత్ వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఉందని దీనికి కారణం ఈ ప్రభుత్వం మేనేజ్మెంట్ లోపమే కారణమని అన్నారు. ఈ ప్రభుత్వం విద్యుత్ పై 58 వేల 188 కోట్లు అప్పులు చేశారని తన సోదరుడు అవినాష్ రెడ్డి కి చెందిన షిరిడి సాయి ట్రాన్స్ఫరల్ కంపెనీ నుండి క్విడ్ ప్రో ద్వారా 30 వేల రూపాయలు ట్రాన్స్ఫార్మర్లు 60,000 రూపాయలకు కొనుగోలు చేయడం, 7వేల రూపాయలు స్మార్ట్ మీటర్లు 37000 వసూలు చేయడం వంటి కారణాలతో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని గత టిడిపి ప్రభుత్వంలో ఒక రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అందించే వారిని ఇప్పుడు ఈ ప్రభుత్వంలో నాలుగు గంటలు కూడా వ్యవసాయానికి విద్యుత్ అందించలేని పరిస్థితిలో ఉందని విభజన రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన మేనేజ్మెంట్ వల్ల 2019 నాటికి మిగులు విద్యుత్తు తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని ఇప్పుడు రాష్ట్రం విద్యుత్ సమస్యలతో వెనుకబడిపోయిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలలో తొమ్మిది సార్లు ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచిందని చంద్రబాబు 2014 నుండి 19 వరకు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యుత్ సక్రమంగా అందించి పరిశ్రమలను ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, కుంచే రామకృష్ణ, వేములకొండ జోగారావు, బొల్లా%శీ%రెడ్డి రామకృష్ణ, కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓ.పి.యస్ కు జి.పి.యస్ ప్రత్యామ్నాయం కాదు..ఎపిటిఎఫ్ (1938)




గుంటూరు: కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన జి.పి.యస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెంక్షన్ స్కీమ్ ప్రత్యామ్నాయం కాదనీ ఎపిటిఎఫ్ సీనియర్ నాయుకులు, ఆల్ ఇండియా టీచర్స్ ఫెడరేషన్ చీఫ్ ప్యాట్రన్ కామ్రేడ్ సుబ్బారెడ్డి గారు ప్రభుత్వాన్ని కోరారు. స్దానిక నగరంపాలెం నందలి ఎపిటిఎఫ్ ( 1938) జిల్లా కార్యాలయం లో ముఖ్య కార్యకర్త ల సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు జిల్లా అధ్యక్షుడు శ్రీ గోవింద వెళాంగణిరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హజరైన ఐఫియా చీఫ్ ప్యాట్రాన్ శ్రీ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధ్యను ,రాష్ట్ర పరిధిలోని అంశాన్ని వారి పరిధిలోనికి తీసుకొన్నారనీ, విధ్యార్దులకు ప్రస్తుతం భోదిస్తున్న శాస్త్రీయ అంశాలను తొలగించి, అశాస్త్రీయ, అలౌకిక అంశాలను యన్.సి ఆర్.టి.సి పేరు తో ప్రవేశ పెట్టడంపై ఎపిటిఎఫ్ అభ్యతరం చెప్పుతుందనీ,తగు వేదికలో పోరాటం చేస్తుఉంటుందనీ ఉపాధ్యాయులకు తెలిపారు.ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్ లో నున్న కరువు భత్యం వెంటనే మంజూరు చేయాలనీ ఎపిటిఎఫ్ డిమాండ్ చేస్తుందనీ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెబోయిన నరసింహారావు మాట్లాడుతూ బడులు తెరిసే నాటికి విద్యార్దులకు పూర్తి స్దాయులో పాఠ్య పుస్తకాలు అందించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ విజయానంద్ గారు మాట్లాడుతూవేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠశాల లకు కొన్ని రోజులు సెలవులు పోడిగించాలనీ కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు గోవింద వెళాంగణిరాజు, మేకల సుబ్బారావు గౌరవ అధ్యక్షులు యం.వి.ప్రసాద్, జిల్లా సహాయ అధ్యక్షుడు పి.రమేష్,అదనపు కార్యదర్శి మోపిదేవి శివశంకర రావు,జిల్లా కార్యదర్శి శ్రీ నాగార్జున, శ్రీ గణేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరైననారు.అనంతరం జిల్లా లో 2023-2024 సంవత్సరానికి సంబందించిన సభ్యత్వ క్యాంపయన్ శ్రీ సుబ్బారెడ్డి గారి చేతులమీదుగా ప్రారంబించారు. మేకల సుబ్బారావు ప్రధాన కార్యదర్శి ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా శాఖ

## సముద్ర సరిహద్దులు ఇక పక్కా...

(మొదటి పేజీ తరువాయి)

అతి తక్కువ సమయంలోనే ఎక్కువ దూరం ప్రయాణం చేసే హైస్పీడ్ బోట్లతో పాటు చేపల వేటకుఅవసరమైన వలలను కూడా వారికి అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందుకు అవసరమైన నిర్ణయాలు కూడా దాదాపుగా సీఎం జగన్ తీసుకున్నారు. అందుకోసం ప్రత్యేకంగా కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సోమవారం సమావేశమయ్యే కమిటీ మత్స్యకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు సరిహద్దులో తమిళ జాలర్లు పరిధి దాటి రాకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోబోతున్నారు. అదే జరిగితే ఏపీ మత్స్యకారులకు సరిహద్దు సమస్య నుంచి విముక్తి లభించడంతో పాటు సరిహద్దులో ప్రశాంత వాతావరణం కూడా దర్శనమిచ్చే అవకాశం ఉంటుంది.

## గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి గారు మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచన కు ప్రతిరూపం.ఈ దేశములో లోనే ఇది సరికొత్త వ్యవస్థ. ప్రతి గ్రామంలో జగనన్న పాలనకి ఈ సచివాలయం భవనాలు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. అదే విధంగా జగనన్న పాలనలో బడుగు వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రజల కు చేరువ గా అందించడానికి వైఎస్ఆర్ హెల్త్ సెంటర్లు వచ్చాయి. అలాంటి ప్రజా నాయకుడు అయిన శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో ప్రజలంతా సంతోషముతో వున్నారు.కావున మనం మరో సారి జగనన్నను ఆశీర్వదించి మరో సారి ముఖ్యమంత్రి గా చేసుకుందాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాతయ్య కాలువ మోహన్ రెడ్డి,ఎంపీటీసీ బొడుగు శ్రీనివాసులు, కన్నలి మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీను యాదవ్,వైస్ ఎంపిపి జనార్ధన్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ భక్తి శెట్టి,రమణయ్య యాదవ్,గురవ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై రోడ్డెక్కిన కాట్రావులపల్లి కాలనీ వాసులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 10: జగ్గంపేట మండలం కాట్రావులపల్లి సచివాలయం 3 పరిధిలో గల ఏగులమ్మ గుడి వీధి 15వ వార్డులో పంచాయతీ కుళాయిలలో మురికి నీరు రావడంతో కాలనీ వాసులు అంతా రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా కాట్రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మహిళలు, కాలనీ యువకులు కొండి పూడి నరేష్ తదితరులు మాట్లాడుతూ గత వారం రోజులుగా పంచాయతీ కుళాయిలలో మురికి నీరు రావడం వలన ఈ ప్రాంత వాసులందరూ చాలా ఇబ్బందులు గురవుతున్నామని పశువులు కూడా తాగే పరిస్థితిలో లేని నీరు రావడం వలన అనారోగ్యాలకు గురి అవుతున్నానని పంచాయతీ వారి దగ్గరికి వెళ్తే వాళ్లు పట్టించుకున్న పాపాన పోలేదని కాకినాడ కలెక్టర్ ఆఫీస్ లో స్పందనలో ఫిర్యాదు చేశామని అయినా పరిస్థితి మారలేదని దీనిపై వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉందని వాలంటీర్లకు ఫిర్యాదు చేసిన వారు ఎవరు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా మా సమస్యను పరిష్కరించాలని లేదంటే కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి గోవిందు, పుట్ట బుజ్జి, అడ బాల వీరబాబు, ముద్దన నాగేశ్వరరావు, దువ్వ చిన్న, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## హెూలీ ప్రిన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు భారత ఉత్తమ సేవ రత్న పురస్కారం

బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 10: సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు



గుదే రాజారావుకి భారత ఉత్తమ సేవా రత్న పురస్కారం వరించింది. హైదరాబాదులోని లింగంపల్లి లో హెూలీ ప్రిన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు కవితా సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజారావు చేసిన సోషల్ సర్వీస్ ను గుర్తించి సమాజంలో భారత ఉత్తమ సేవ రత్న పురస్కారం 2023 కాను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా గుదే రాజారావు మాట్లాడుతూ హెూలీ ప్రిన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు నాకు అవార్డు ఇవ్వడం వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సమాజానికి మరింత సర్వీస్ చేయడానికి తోడ్పడుతుందని ధన్యవాదాలు తెలియజేశారు.

## నూజెండ్ల మండలం రవ్వారం గ్రామంలో మౌలిక వసతులు కరువు

**మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జన్ పాల్**



పల్నాడు జిల్లా. వినుకొండ. జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) వినుకొండ నూజెండ్ల మండలం ..వినుకొండ నియోజకవర్గం లో గ్రామాలలో మౌలిక వసతులు కరువు- మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ నూజెండ్ల మండలం రవ్వారం గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లు భాగంగా భూమి పూజ జరిగింది ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ వచ్చి గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు అద్వర్యంలో కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని, డ్రైనేజీలు లేక మురుగు నీరు తో రోగాలా బారిన ప్రజలు పడుతున్నారని, నేటి ప్రభుత్వం పథకాల పైన పెట్టిన దృష్టి గ్రామాల్లో అభివృద్ధి పైన లేదని ప్రజలను ఏ విధంగా తమ పార్టీలవైపు తిప్పుకునే ప్రయత్నంలో పార్టీలు మునిగిపోయాయని, దళితులను అభివృద్ధి పదంలో నడిపించడంలో ముందున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన రోడ్లు సరిగా లేక మౌలిక వసతులు లేక ప్రజలు ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని కొన్నిచోట్ల ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకుల్లాగా వ్యవహరిస్తున్నారని గ్రామాల అభివృద్ధి లో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రతి గ్రామంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని సూచించారు... దళితులను ఐక్యత పరచటంలో మాల మహానాడు ముందుంటుందని ఏ గ్రామంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో వారిపై ఉద్యమ పోరాటం తప్పదని గో దా జాన్ పాల్ హెచ్చరించారు లిఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు కోండ్రు విజయ్, వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కీర్తిపాటి వెంకటేశ్వర్లు, వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, గౌరవ అధ్యక్షులు కొమ్మ తోటి కృపయా ,దార్ల ఎర్రయ్య ,ప్రచార కార్యదర్శి విప్పర్ల విజేందర్ రావు, నూజెండ్ల మండలం అధ్యక్షులు అందుకూరి గురుమూర్తి ,ఉపాధ్యక్షులు మాలపాటి భాగ్యరాజు,కార్యదర్శి మాలపాటి గురవయ్య, ప్రధాన కార్యదర్శి గుండాల రామకృష్ణ ,యూత్ అధ్యక్షులు బోయిన ఆశీర్వాదం,వినుకొండ మండలం కార్యదర్శి పిడతల రాజా, బిల్లా ఇశ్రాయేలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండే ఎండలు, కరెంటు బిల్లుల మంటలు: తోట సీతారామలక్ష్మి.



భీమవరం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రంలో మండే ఎండలతో కరెంట్ బిల్లుల మంటలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో లోటు విద్యుత్ నుండి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తరువాత వచ్చిన జగన్ లోటు విద్యుత్తుతో కరెంటు కోతలను విధిస్తున్నారని చంద్రబాబు ముఖ్యమంత్రిగా విద్యుత్ మిగులు రాష్ట్ర జాబితాలో ఉన్న ఏపీలో జగన్ అధికారం చేపట్టగానే పవర్ హాలిడే ప్రకటించి 40-50 మిల్లియన్ యూనిట్ల కరెంటు సరఫరాకు కొరత సృష్టించారని విమర్శించారు. కరెంటు చార్జీలను భారీగా పెంచిన జగన్ కరెంట్ కోతలవల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లోఓల్టేజ్ సమస్యతో చేనేత కార్మికులు, ఆక్వా రైతులు, వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ తాను అధికారంలోకి వస్తే రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాను చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని రోజుకి కనీసం 3-4 గంటలు విద్యుత్ సరఫరా చేయలేని జగన్ ప్రభుత్వం వైయస్ అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుండి నాసిరకం విద్యుత్ పరికరాలనుకొని రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. డిస్కంలో ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను సరిచేయడానికి ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపారని చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 50 యూనిట్ల వరకు రూ 1.45 ఉండగా జగన్ ప్రభుత్వ హయాంలో 75 యూనిట్లకు 3 రూపాయలు వసూలు చేస్తున్నారని చంద్రబాబు అధికారంలో ఉన్నంతకాలం ఒక్క రూపాయి కరెంటుచార్జి పెంచలేదని జగన్ వచ్చాక ఇప్పటికీ ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని విద్యుత్ చార్జీల మంటలతో రగిలిపోతున్న ప్రజలు రానున్న ఎన్నికలలో జగన్ ను గద్దె ఖాయమని ఆమె స్పష్టం చేశారు.

## ఐటీడీపీ చాంపియన్లకు చంద్రబాబు ప్రశంసలు



భీమవరం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లాలోని 7 నియోజకవర్గాలలోని తెలుగుదేశంపార్టీ సభ్యత్వ సేకరణలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వం చేసిన ఐటీడీపీ ఛాంపియన్లను తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఐటీడీపీ సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెదేపా నాయకులు, కార్యకర్తలు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రజా జీవితంలో నిత్యం జరిగే సంఘటనలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లాలని దిశనిర్దేశం చేశారు. తెలుగుదేశంపార్టీ సభ్యత సేకరణలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన ఐటీడీపీ చాంపియన్లను అభినందిస్తూ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈసమావేశంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి 17 మంది సభ్యులు పాల్గొనగా భీమవరం నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఛాంపియన్ మరపట్ల శ్యాంబాబు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులు15000 ఆర్థిక సహాయం అందించిన జ్యోతుల నవీన్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా కిర్లంపూడి జూన్ 10: కిర్లంపూడి మండలం బూరుగుపూడి పాత ఊరు వినాయకుడి గుడి వద్ద నివాసం ఉంటున్న కుండ్లమంతి వెంకటరమణ పూరిపాక కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయింది. కట్టు బట్టలు తప్ప అన్ని అగ్నికి ఆహుతయ్యాయి. రెండు లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాద స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి వారికి బియ్యం, నిత్యావసర వస్తువులు, 15000 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో సర్వసం కోల్పోయి నిరాశ్రయులైన వీరికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ పాటశెట్టి రవి, కుంచే తాతాజీ, కర్ణాకుల పెద్దకాపు, పాఠం శెట్టి కొండరాజు లు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, మురా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసీపీకు కార్యకర్తలే వెన్నెముక అని వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అందుకే జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పార్టీ శ్రేణులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఉండి రోడ్ లోని ఎఫ్.సీ.ఐ గోడౌన్ పక్కన పార్టీ జిల్లా కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మరింత బలపడుతుందని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం వల్లనే ప్రజలు తమ ప్రభుత్వానికి అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 2014 ఎన్నికలలో 6 వందలకు పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం వల్ల 2019 ఎన్నికలలో ప్రజలు చంద్రబాబుకు బుద్ధి చెప్పి 23 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని ఇందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘ పాదయాత్రే కారణమని అన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని నవరత్న పథకాలను రూపకల్పన చేసి ప్రతి కుటుంబానికి అమలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు నానా తంటాలు పడుతున్నారని, మేనిఫెస్టో పేరుతో తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సైతం చంద్రబాబు కాపీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు మాటలు, హామీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని 2024 ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో కనుమరుగవుతుందని ఆయన స్పష్టం చేశారు.




## లక్ష విరాళం అందించిన చాగంటి చిన్నా



నరసాపురం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం వేములదీవి పంచాయితీలోని గొందిమూల సెంటరులో కొలువైన శ్రీ వినాయక స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో శనివారం చాగంటి ఉమానాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, గణపతి హెూమం కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక స్వామి వారి విగ్రహప్రతిష్ట, పూజా ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కార్యవర్గ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి మురళీకృష్ణను ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.25 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ కమ్యూ నిటీ హాల్ భవన నిర్మాణానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం భూమి పూజ నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పరిపాలన చేస్తు న్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షే మం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో ప్రభు త్వం ఎనలేని కృషి చేస్తుందని చెప్పారు. అదేవిధంగా చందర్లపాడు లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మా ణానికి అడిగిన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటా యించిన ఎంపీ కేశినేని నానికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తాలపు న్నమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలగపూడి వెం కటేశ్వరరావు, మండల కన్వీనర్ కందులనా గేశ్వరరా వు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, పలువురు వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పా ల్గొన్నారు.

## దొడ్డిదారిన రేట్లు పెంచుతూ విద్యుత్ వినియోగదారుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం -మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : వైసీపీప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలుగా వివిధ రకాల చార్జీలు రూపంలో విద్యుత్ బిల్లులు పెంచుతు ప్రజలపై 60 వేల కోట్ల భారం వేసిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అయన తన కార్యలయంలో విలేకర్లుతో మాట్లాడతూ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి సోదరుడు అవినాష్‌రెడ్డి పేరుతో ఉన్న శిరిడిసాయి ఎలక్ట్రికల్స్ ద్వారా 2,648 కోట్లు నాసిరకం విద్యుత్ పరికరాల కొనుగోలు చేసి తమ్ముడికి లబ్ధి చేకూర్చాడని విమర్శించారు. పదివేల రూపాయలకి అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ ఇస్తా ఉంటే, తమ్ముడు కంపెనీ ద్వారా 37 వేల రూపాయలకి వేలకోట్ల రూపాయలు తమ్ముడు కంపెనీకి దోచిపెడుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఐదేళ్లలో ఒక్క రూపాయి బిల్లు పెంచడం గాని ఒక గంట విద్యుత్ కోతలు లేవన్నారు. నేడు ఎడాపెడా రేట్లు పెంచడమే కాకుండా అడ్డగోలు విద్యుత్ కోతలతో పరిశ్రమలు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతునరన్నారు.

## సీఎం జగన్ సభకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా ఎస్పి రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 10.(ప్రజా పాలన ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ .ది.12.06.2023వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో జగనన్న విద్యా దీవెన కానుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా, పల్నాడు జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ ASL నిర్వహించి AP మోడల్ స్కూల్ వద్ద నిర్మించుచున్న సభా వేదిక మరియు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, పార్కింగ్ ప్రాంతములను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించి ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుకు తగు చర్యలు తీసుకోవడం జరిగింది. పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల కొరకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ . ఈ కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోకుండా తగినంతమంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ని నియమించి, ఎక్కడికక్కడ ట్రాఫిక్ డైవర్షన్స్ సూచించి,రాకపోకలకు అనువైన మార్గాలను సూచించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎక్కడికక్కడ ప్రత్యేక బలగాలు మరియు BD టీం వారి సహాయంతో ముమ్మర తనిఖీలు చేపట్టాలని, తగినంతమంది సిబ్బందిచే బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఐఏఎస్ , గౌరవ ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశీల రఘురాం ,పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు , సత్తెనపల్లి డి.ఎస్.పి ఆదినారాయణ , ఇతర పోలీసు అధికారులు మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెన్నెలకు ముదునూరి పరామర్శ



నరసాపురం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం 1 రైతు భరోసా కేంద్రంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంటుగా విధులు నిర్వర్తిస్తున్న కొత్తూరి వెన్నెలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు శనివారం పరామర్శించారు. భీమవరం ఇంపీరియల్ హాస్పిటలుకు చేరుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు క్రిటికల్ కేర్ నందు చికిత్స పొందుతున్న కొత్తూరి వెన్నెలను పరామర్శించారు. వెన్నెల త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వెన్నెల త్వరగా కోలుకునే విధంగా ఆమెకు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## ఘనంగా ఎమ్మెల్యే సీని హీరో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు



గుడివాడ : వెనిగండ్ల పౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, సీనీ హీరో బాలయ్యకృష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల రాము కార్యలయంలో హిందుపురం ఎమ్మెల్యే, సీనీ హీరో నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోలుత బాలయ్య అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా, నాయకులు గుత్తా చంటి, గడ్డం ప్రకాష్‌దాస్, రాధాకృష్ణ, జోగా బాలకృష్ణ, చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏసుపాదం, తులసిరాణి, చిట్టిబాబు, సత్యసాయి, రమేష్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి వృద్దురాలని ఆశ్రమంలో చేర్చిన జనసేన ఆర్‌కె



గుడివాడ : ఒంటరి అయిన అవ్వ నీ ఆశ్రమంలో చేర్చి మానవత్వాన్ని చాటిన జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె)ను పలువురు అభినందించారు. శనివారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్దుల ఆశ్రమంలో కన్న కూతురు చనిపోయి, ఒంటరి అయిన అవ్వను అక్కున చేర్చుకుని ఆదుకున్న ఆర్‌కెను అదర్శంగా తీసుకోవలని పలువురు అన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ముందుకు సాగుతున్నమన్నారు. పట్టణంలో అనేక సేవా కార్యక్రమలు చేస్తున్న మాకు ప్రజల నుండి వస్తున్న సహయం మరువలేనిదన్నారు. కూతురు చనిపోయి ఒంటరిగా ఉన్న అవ్వ గురించి సమాచారం అందజేయగా వెంటనే స్పందించి ఆ అవ్వ పూర్తి బాధ్యత తీసుకుని ఆశ్రమంలో చేర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, చరణ్ తేజ్, పందిళ్ళ శీను, తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక నాటక రంగంలో ఉత్తమ దర్శకుడిగా వి.యస్ ఫౌండేషన్ ఛైర్మెన్ గొర్రెముచ్చు వందనం బెస్ట్ టాలెంట్



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 10: కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన వి.యస్ ఫౌండేషన్ ఛైర్మెన్ గొర్రెముచ్చు వందనం అంచెలు అంచెలు గా ఎదిగి తనకు అంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. పెరలి గ్రామం లో అనేక సామాజిక కార్య క్రమాలు చేస్తు అందరి మన్నలను పొందుతున్నారు. అంతే కాకుండా గ్రామంలో ఇప్పటికి సాంస్కృతిక కార్య క్రమాలు, 60 సాంఘీక నాటకాల కు దర్శకత్వం వహించి రచయిత గా గుర్తింపు పొందారు. సాంఘీక నాటక రంగంలో ఉత్తమ దర్శకుడిగా ప్రతిభ కనబరిచిన నందుకు గాను లిటిల్ చాంపియన్ అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వాహకులు బెస్ట్ టాలెంట్ అవార్డ్ తో సత్కరించారు.

## నరసరావుపేట పట్టణ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలికి చంద్రబాబు ప్రశంసలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలిని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నాడు పార్టీ కార్యాలయానికి పిలిపించి ప్రశంసా పత్రంతో సన్మానించారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 5508 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిచారని సోషల్ మీడియాలో పార్టీ కార్యక్రమాలు ప్రచారం చేయడంలో ముందంజలో ఉన్నారని ఐటీడీపీ అధ్యక్షుడు చింతకాయల విజయ్ కొనియాడారు.నరసరావుపేట నియోజకవర్గంలో డా.చదలవాడ అరవింద బాబు గెలుపు కూడా ఇదే విధంగా పని చేసి డా.చదలవాడ అరవింద బాబును గెలిపించాలని విజయ్ ఐటీడీపీ అధ్యక్షుడు మస్తాన్ వలిని ఆదేశించారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ 63వ పుట్టినరోజు వేడుకలు



కారంపూడి... జూన్10...ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాచర్ల నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా కేక్ కట్ చేసి పులిహోర పంపణీ చేశారు.పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు వారసుడిగా సినీరంగ ప్రవేశం చేసి నాలుగు దశాబ్దాల పాటు పౌరాణిక,జానపద,సాంఘీక ,ఫ్యాక్షన్ పాత్రలను అవలీలగా పోషించి అగ్ర కథానాయకుడు గా నేటికీ ప్రేక్షకుల మన్ననలు పొందడమే కాక తండ్రి ఆశయ సాధన కోసం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా పేదలకు సేవలు అందిస్తూ హాస్పిటల్ ను భారత దేశం లోనే రెండవ స్థానంలో నిలపడం గొప్ప విషయం అన్నారు. అటు రాజకీయాలలో కూడా హిందూపురం శాసనసభ్యుడు గా రెండు సార్లు ఎన్నిక అయ్యి ప్రజాసేవలో అలుపు లేకుండా పని చేస్తూ తెలుగు దేశం పార్టీకి చంద్రబాబునాయుడు కీ కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ వున్నారు అని వారు అన్నారు.బాలకృష్ణ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి అని నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించాలి అని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ,సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య,చప్పిడి రాము,మస్తాన్ జాని,తోట నరసింహారావు,నాగారపు రామకృష్ణ,బత్తుల హరి,కాల్వ పేరయ్య,మహంకాళి శ్రీను,బొంకురి నాగేశ్వర రావు,పవన్,మల్లిఖార్జున ,జనిబాష తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు నీరు విడుదల



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్ సాగుకు నీరును ఎత్తిపోతల పథకం అధ్యక్షులు శ్రీ గోలి శ్రీనివాసరావు విడుదల చేయుట జరిగినది. ఈ కార్యక్రమములో డైరెక్టర్లు శ్రీమతి గంధం దేవి పార్వతి,శ్రీమతి చదలవాడ మహాలక్ష్మి, మారిశెట్టి మంగరాజు, కోడూరి బులి వెంకటరావు మరియు ఆయకట్టు రైతులు నీరుకొండ బ్రహ్మానందరావు,గంధం శ్రీను,కాకర్ల బుల్లియ్య,నీరుకొండ శివబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షులు శ్రీ గోలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు ఐదు గ్రామాలకు నీరు అందిస్తున్నామన్నారు కనుక రైతులు చెల్లించవల్సిన నీటి తీరువా బకాయిలు వెంటనే చెల్లించి ఎత్తిపోతల పథకం అభివృద్ధికి సహకరించవలసినదిగా రైతులను కోరారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటా: తహసీల్దార్ అశోక్ వర్ధన్



వేటపాలెం, జూన్ 10, ప్రజాపాలన : ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా, నిరంతరం అందుబాటులో ఉంటానని, ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, నూతన తహసీల్దార్ గా బాధ్య తలు చేపట్టిన అశోక్ వర్ధన్ స్పష్టం చేశారు. సంత మాగు లూరు నుండి బదిలీ పై వేటపాలెం తహసీల్దారుగా శనివారం బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ వర్ధన్ మాట్లా డుతూ, రెవిన్యూ పరమైన అంశాలను పరి ష్కరించడంలో, అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవ హరించినా, సహించే ప్రసక్తే లేదని హెచ్చ రించారు. ధ్రువీకరణ పత్రాల మంజూరు, ఇతర అంశాలలో, విఆర్ఓ లు, ఇతర రెవెన్యూ వారి వలన జాప్యం అవుతున్నా, ఇబ్బందులకు గు రవుతున్నా, ప్రజలు నిరభ్యంతరంగా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. ఉన్నతాధికారుల ఇతర ప్రోటోకాల్ సమావేశాల సమయాలలో తప్ప, మిగిలిన అన్నివేళల్లో ప్రజలకు అందు బాటులో ఉంటానన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ అశోక్ కుమార్‌కు రెవెన్యూ అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్ఛాలు అంద జేసి, శుభాకాంక్షలు తెలియజే శారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఏపిఎం. సుబ్బారావు



చీరాల, జూన్ 10, ప్రజాపాలన : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచు కోవాలని, జగనన్న తోడు చే యూతతో, చిరు వ్యాపారులు ఆర్థికంగా స్థిరపడాలని,ఏపిఎం. జి.సుబ్బారావు పిలుపునిచ్చారు. జగనన్న తోడు పథకానికి సంబంధించి ప్రజలకు అవగా హన కల్పించిన అనంతరం, నమోదు ప్రక్రియ వివరాలను వెల్లడించారు. చీరాల మండల సమాఖ్య ఆధ్వర్యంలో, జగన న్న తోడు కు అర్హులైన వారి పేర్లను నమోదు చేయటం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చిరు వ్యాపారులకు, రు.10వేలు రూపాయ లు మంజూరు చేయ టం జరు గుతుందన్నారు. ఈ సంవత్స రం 613 మందికి టార్గెట్ గా ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అర్హు లైన వారందరికీ, మంజూరు చేయటం జరుగుతుందని, ఇందులో భాగంగా, చీరాల కెనరా బ్యాంకు వారికి, 150 అప్లికేషన్స్ ఇచ్చామన్నా రు. ఇప్పటికి మూడు విడతలు గా మంజూరు చేశారన్నారు. మూడు విడతలకు గాను, 3100 మందికి మంజూరు చేయటం జరిగిందని, వీరికి ప్రభుత్వం కూడా వడ్డీ రిటర్న్ కూడా అందజేసిందన్నారు. నాలుగో విడత జగనన్న తోడు కి, అర్హులైన వారు గ్రామ సంఘం ఆధ్వర్యంలో, నమోదు చేసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథక లబ్ధి పొందాలని కోరారు. నమోదు కార్యక్రమంలో ఏపిఎం.జి.సుబ్బారావు, కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ద్రాక్షాయ ణి, సీసీ సుబ్బారావు, వి. ఓ. ఏ లు పాల్గొన్నారు.

## ప్రజా కరెంట్ సమస్యలు పట్టించుకోని నాయకులు ఎద్దేవా చేసిన మాల మహానాడు అధ్యక్షుడు నక్కా రామరాజు



గోకవరం ప్రజా పాలన జూన్ 10: ప్రజా సమస్యలపై ఏ పార్టీ నాయకులు దృష్టి సారించడం లేదని, అందరు కుమ్మక్కై ఇతర పనులు చేసుకుంటున్నారని, మూడు రోజులుగా పగలు రాత్రి కరెంట్ తీసేస్తున్న నాయకులు అధికారులను ప్రశ్నించడం లేదని జగ్గంపేట నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు నక్కా రామరాజు తెలిపారు. గోకవరం మండలంలో నాయకులు పార్టీలు వేరైనా నాయకులు అంతా ఒక్కటేగనే చాలా సందర్భాలలో రుజువు అయిందని అన్నారు. ఈ విషయం జగ్గంపేట నియోజకవర్గ స్థాయి నాయకులు దృష్టిలో పెట్టుకున్నారని, ప్రజా సమస్యలపై ఇక్కడ నాయకులు పోరాటం చేయరని వారికి అర్థం అయిందని అన్నారు. గత మూడు రోజులుగా పగలు రాత్రి తేడా లేకుండా కరెంట్ తీసేస్తున్నారని, చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. ఒక పక్క విపరీతంగా ఉన్న ఎండ, మరో పక్క ఉక్కపోతతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో కరెంట్ గంటలు తరబడి తీసేస్తున్న ఒక్క నాయకుడు కూడా స్పందించక పోవడం విడ్డూరమని అన్నారు. ప్రజల్లో కూడా నాయకుల ప్రవర్తన తేట తెల్లం అవుతుందని, ప్రజా విషయాలు గాలికి వదిలేశారని తెలిపారు. మూడు రోజులుగా కరెంట్ సమస్యతో ప్రజలు బాధపడుతుంటే ఇక్కడ నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు. రెండు రోజులుగా రాత్రి 12 గంటలకు కరెంట్ తీసేయ్యడంతో చిన్నారులు, గర్భిణీలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని రామరాజు తెలిపారు

## 12వ వార్డులో సీసీ డ్రైన్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర మేయర్ గొలగాని, తూర్పు నియోజవర్గం సమన్వయకర్త విజయనిర్మల



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 10:- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ రెండవ జోన్ 12వ వార్డు పరిధిలోని కనకదుర్గ నగర్, రాజేంద్రనగర్, దుర్గా నగర్ తదితర ప్రాంతాలలో సీసీ డ్రైన్ల నిర్మాణానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల, వార్డ్ కార్పొరేటర్ అక్రమాన్ని రోహిణి తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర పరిధిలోని ప్రతి వార్డును మౌలిక వసతుల కల్పనలో జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. 12వ వార్డులో కనకదుర్గ నగర్ లో రూ 5.86 లక్షలు, రాజేంద్రనగర్లో రూ. 5.91 లక్షలు, దుర్గా నగర్ లో రూ. 8.22 లక్షలు వ్యయంతో సీసీ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 12వ వారికి సంబంధించి ఇప్పటికే కార్పొరేటర్ విన్నపం మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల తో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో జీవీఎంసీ నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రతి వార్డ్ లో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయం ఇంజినీర్ అప్పాజీ, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు ఏమి నేరవేరాయని బిజెపి విజయోత్సవ సభలు



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి : 2014 లో ఇచ్చిన హామీలు ఏమి నేరవేరాయని బిజెపి విజయోత్సవ సభలు నరేంద్ర మోడీ నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తోంది. నోట్లు రద్దు ద్వారా ఎంత నల్ల ధనం వెలికి తీసారో చెప్పలేకపోయారు అని, కోవిడ్ సమయంలో లక్షల మంది ప్రాణాలు పోవడానికి ప్రధాని ప్రభుత్వం కారణం కాదా అని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత సాధించారని అన్నారు. ప్రజలను ఇంత మోసం చేసిన బిజెపి ప్రభుత్వం ఏ విధంగా తొమ్మిదేళ్ళ పాలన పై విజయోత్సవ సభలు నిర్వహించు కుంటుందని నిలదీశారు. రేపు విశాఖ లో జరగనున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నాడ్డా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ల సభను అడ్డుకుంటామని తెలిపారు. బిజెపి ని భారత దేశం నుండి తరిమి కొట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, అదే విధంగా రాష్ట్రంలోని టిడిపి, వైసీపీ, జనసేన పార్టీలను ఓడించడం జరుగుతుందని తెలియజేశారు. విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 10: చినగదిలిలోని ఈవీఎం గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం) పని తీరును ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖర్జున తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ ప్రతి నెల సీల్డ్ గోదాములు పరిశీలించాలన్నారు. మూడు నెలలకొకసారి పొలిటికల్ పార్టీల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి మరమత్తులు ఏమైనా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎన్నికల సిఈఓ కూడా ప్రతి త్రైమాసికానికొకసారి కలెక్టర్ తో కలిసి గోదామును పరిశిలించాలని ఎన్నికల కమీషన్ ఆదేశించిదన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఇప్పటినుంచే ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్ , భాస్కర్ రెడ్డి , ఎమ్మార్వో రమణయ్య ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుస్థిర పర్యావరణం కోసం ప్రత్యేక ప్రాజెక్ట్ విశాఖలో 65 ఈ-ఆటోలు ప్రారంభించిన వైద్య మంత్రి రజిని, నగర మేయర్

### రెండు సంస్థల నిధులతో పలు చోట్ల స్వైపింగ్ స్టేషన్లు




విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 10: సుస్థిర పర్యావరణం కోసమే ఓ ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టామని, అందుకోసమే ఈ-ఆటోల వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి విడదల రజిని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణకు నగరంలోని బీచ్ రోడ్డులో శనివారం ఈ-ఆటోల్ని నగర మేయర్ గోలగాని హరి వేంకట కుమారి, ఎమ్మెల్యేలు అవంతి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, వి యం ఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్రమణి విజయనిర్మల, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, కలెక్టర్ డా. ఏ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ తో కలిసి ప్రారంభించారు. ఆసియాకు చెందిన 'అర్బన్ క్లయిమేట్ చేంజ్ రెసిలెన్స్ ట్రస్ట్ ఫండ్', విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి కింద డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిధులతో ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. వీసీఐసీడీపీ పథకంలో భాగంగా నాలుగు స్వైపింగ్ కమ్ సర్వీస్ స్టేషన్లను ముడసర్లోవ, శాంతిఆశ్రమం, టౌన్ కొత్తరోడ్డు ప్రాంతాల్లో నిర్మించినట్టు తెలిపారు. అంతేకాకుండా 180 లిథియం-అయాన్ స్మార్ట్ బ్యాటల్ని సిద్ధం చేశామన్నారు. ఏడీపీ డీజీ మనీలా సహా జీ-20ప్రతినిధులు ఇప్పటికే ఆయా కేంద్రాల్ని సందర్శించారని గుర్తు చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం స్వైపింగ్ స్టేషన్లను, ఈ-ఆటోల్ని ప్రారంభించామన్నారు. అంతేకాకుండా ఆటోల ప్రత్యేకతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాలు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, అదనపు కమిషనర్ డా. వై శ్రీనివాసరావు, పర్యవేక్షణ ఇంజనీర్ రవి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో తనిఖీ చేసిన డిసిపి



పెనుగంచిప్రోలు జోన్ 10 ప్రజాపాలన ప్రతిని ధిసాధా రణ తనిఖీలో భాగంగా శనివారం జిల్లా డీసీపీ అజిత ఐపీఎస్, ఏసీపి జనార్ధన్ నాయుడుతో కలిసి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లో ని ర్వహిస్తున్న వివిధ రకాల రికార్డు లను పరిశీలించి వా టిని క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు సక్రమంగా ని ర్వహించాలని తెలిపారు, పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే బాధితులకు అండగా ని లవాలని, పోలీస్ సేవలను అందరికీ సమానంగా అం దేలా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జగ్గ య్యపేట సీఐ జానకిరామ్, ఎస్సై దుర్గాప్రసాద్, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత చదువుకు విద్యార్థికి ఆర్థిక చేయూత. అందజేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, ప్రజా పాలన ప్రతినిధి : మైలవరం మండలం,





వెల్వడం గ్రామానికి చెందిన ఉన్నత చదువులు చదువుతున్న ఓ విద్యార్థికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారు శనివారం ఆర్థికసాయం అందజేశారు. వెల్వడంకు చెందిన ప్రత్తిపాటి సంజీవరావు అనే విద్యార్థి జోథ్ పూర్ ఐ.ఐ.టిలో అస్ట్రో ఫిజిక్స్ అనే అంశంపై పి.హెచ్.డి చేస్తున్నాడు. ఇతనికి ప్రతిభను గుర్తించిన స్థానిక వైసీపీ నాయకులు యరమల రాం భూపాల్ రెడ్డి గారు మొదటి ఏడాది ఫీజు, ఇతర ఫీజులకు గానూ ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సాయాన్ని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా శనివారం మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో అందజేశారు. బాగా చదువుకోవాలని, ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్యార్థికి సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి పట్టభద్రుల సంఘ ఆర్థిక ప్రోత్సాహం



వేటపాలెం, జూన్ 10, ప్రజాపాలన : పట్టభద్రుల సంఘం నిరంతరం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, నిరుపేద విద్యార్థికి ఆర్థిక చేయూత ను అందించి, ప్రోత్సహించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో, ఎంపీసీ గ్రూపులో 458 మార్కు లు సాధించి, విశేష ప్రతిభ కన బరిచిన నిరుపేద కుటుంబానికి చెందిన సజ్జా జితేంద్ర వెంకట్ ని, పట్టభద్రుల సంఘం ప్రతి నిధులు అభినందించారు. విద్యలో మరింత రాణించాలని కోరుతూ, వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహంగా, చేయూతను అందించేందుకు నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ లు మాట్లాడుతూ, సంఘం ద్వారా విద్యాభివృద్ధికి కంకణం కట్టుకొని, సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్య దర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, సభ్యులు చుండూరు మురళీ కృష్ణ, చుండూరు నాగాంజనెయులు, రావి మస్తాన్ రెడ్డి, రుసుం ప్రియాంక, తండ్రి వీరాంజనేయులు , పూల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అంబారుపేట గ్రామ శివారులో కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి మండలం లోని అంబారుపేట - కేతవీరునిపాడు గ్రామాల మధ్య గల కల్వర్టు వద్ద నీరు సరఫరా కాక పరిసర ప్రాంతం పంట పొలాల రైతులు ఇబ్బందులు పడుతున్న వి షయాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు దృష్టికి తీసుకురాగా శనివారం ఆయ న రైతులతో కలిసి కల్వర్టును పరిశీలించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అ భివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో క ల్వర్టు తూములను ఎత్తులో వేయటం వల్ల కింద నీరు సరఫరా కాక ఆగిపోవడం వలన పైర్లు కుళ్ళిపోతున్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా నాట్లు వే సేటప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చె ప్పారు. ఎత్తులో ఉన్న తుమ్మలను తొలగించి కింద గా వేయటం లేదా ప్రత్యేక నిధులు మంజూరు కాగానే కల్వర్టును స్థాయిలో ఆధునికరణ పనులు చేపడతా మని తెలిపారు. సమస్య పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపా లని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో స్థా నిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలకుదిటి శివ నాగేశ్వరరావు, ఐలపోగు రామయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు

## రక్త దాతలకు స్ఫూర్తి నింపిన "డేవిడ్ అండ్ టీం"



శ్రీకాకుళం ప్రజాపాలన ప్రతినిధి: :శ్రీకాకుళం జిల్లా నందమూరి తారకరామా మోక్షజ్ఞ సేవా సంఘం డేవిడ్ టీం ఆధ్వర్యంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు ఆవరణలో నిర్వహించిన "రక్త దాన కార్యక్రమానికి విశేష స్పందన లభించటం ఆనందదాయకమని శ్రీకాకుళం మాజీ ఎం.ఎల్.ఏ గుండ లక్ష్మీదేవి అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మీ దేవి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ బాలయ్య బాబు నటుడుగానే కాకుండా అటు ప్రజా నాయకులుగా సేవ చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని, మాతృ మూర్తి పేరుతో బసవ తారకరామ కాన్సర్ హాస్పిటల్ ను ఉమ్మడి రాష్ట్రం లో వైద్య సేవలతో దేశ వ్యాప్తంగా సేవలందిస్తూ అండగా నిలుస్తూ ప్రజాభిమానం చూరగున్నారని, బాలయ్య బాబు అభిమానులు డేవిడ్ టీం ఎన్టీఆర్ ఎం.ఎస్.ఎస్ సేవా సంఘం ఈ రక్త దాన కార్యక్రమాలు నిరంతరం చేస్తూ జిల్లా లో రక్తనిల్వల కొరత తీరుస్తూ సమాజనికి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, సేవా కార్యక్రమాలతో నగరానికి, జిల్లా కు అండగా నిలుస్తున్నారని వారికి మనస్ఫూర్తిగా తన అభినందనలు ఆశీస్సులు అందచేస్తున్నానని ఈ సందర్భంగా బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాతలను ప్రోత్సాహిస్తూ ప్రశంసా పత్రాలను, మెమొంటోలను నటుకుల మోహన్, పొన్నాడ రవి, శిల్లా మణి కంఠ, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమం లో నగర పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టి నాగ భూషణం, జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు బరాటం ఉదయ్ శంకర్ గుప్తా, జిల్లా బాలయ్య ఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి గొర్లె వెంకట రమణ, బాలయ్య బాబు ఫ్యాన్స్ స్టేట్ వైడ్ బాలయ్య ఫ్యాన్స్ కరస్పాండెంట్ కూన రామా రావు, కార్యదర్శి సురకాసి వెంకటరావు, ముకళ్ల సింహాద్రి నాయుడు, నందమూరి తారకరామా మోక్షజ్ఞ సేవా సంఘం అధ్యక్షులు డేవిడ్, సభ్యులు సురేంద్ర, సుభాష్, భాస్కర్, దుర్గ, మోహన్, సురేష్, ప్రసాద్, ఎర్రనాయుడు, రాజు, వెంకీ, మహేష్, వినోద్, గోవింద్, రాజు మధీన , నారాయణ, బాసి అప్పలరాజు, దశరద్ తదితరులు పాల్గొన్నారు.

## చాట్ బాట్ సేవలను ప్రారంభించిన నేపథ్యంలో కమీషనర్ కాంతి రాణా కృతజ్ఞతలు తెలిపిన విజయవాడ మొబైల్ రిటైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: మీ మొబైల్ పోయిందా !, మీరు చింత పడవలసిన అవసరం లేదు, వెంటనే వాట్సాప్ నెంబర్ "94406 27057"కు హాయ్ అని మెసేజ్ పంపండి. వెంటనే మీకు ఒక గూగుల్ పేజి కలిగిన ఒక లింక్ రావడం జరుగుతుంది. సదరు లింక్ క్లిక్ చేసి అందులో పోయిన మొబైల్ వివరాలను పొందుపరిచిన యెడల సదరు సమాచారంపై సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఏర్పాటు చేసి త్వరితగతిన పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించి మీకు అందించడం జరుగుతుంది. ఎన్.టి.ఆర్ జిల్లా ప్రజలు వివిధ కారణాలతో, వివిధ ప్రదేశాలలో పోగొట్టుకుంటున్న మొబైల్ ఫోన్లను గుర్తించి వారికి త్వరితగతిన అందించాలనే ఉద్దేశంతో మరియు పోలీస్ వారి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సదుద్దేశంతో ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం చాట్ బాట్ సేవలను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారిని ఈ రోజు వారి కార్యాలయం నందు విజయవాడ మొబైల్ రిటైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవాడ మొబైల్ రిటైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.భూషయ్య గారు మరియు అసోసియేషన్ మెంబెర్స్ వారు ఈ చాట్ బాట్ సేవ వలన మొబైల్ వ్యాపారస్తులకు మరియు కొనుగోలు దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఎవరైనా ఫోన్ వివిధ కారణాలతో పోగొట్టుకుంటే వారు ఈ చాట్ బాట్ సేవను ఉపయోగించుకోవడం వలన త్వరితగతిన వారు పోగొట్టుకున్న ఫోన్ దొరుకుతుందని, అంతేకాకుండా మొబైల్ దొంగతనాలు తగ్గుతాయని, నగరంలోని మొబైల్ వ్యాపారస్తులు అందరూ ఈ చాట్ బాట్ సేవను ప్రచారం చేయడానికి ముందుకు వస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. గారు ఈ సేవను అవసరమున్న ప్రజలందరూ విరివిగా ఉపయోగించుకోవాలని కోరినారు.

## విద్యార్థులకు సెలవులు పొడిగించాలి.




ప్రజాపాలన ప్రతినిధి: ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యాసంస్థలకు పది రోజులపాటు సెలవులు పొడిగించాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థల ప్రారంభం 12వ తేదీ ప్రకటించింది దాన్ని 22వ తేదీకి తొలగించాలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను జూన్ 12 నుండి ప్రారంభం చేయాలని ఇచ్చిన ఆదేశాలను ఎండలు దృష్ట్యా పాఠశాలలకు మరో 10 రోజులు సెలవులు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత రెండు మూడు రోజులుగా రాష్ట్రంలో వడగలుపులు ఎక్కువై ఎండలకు ట్రాఫిక్ సిగ్నల్స్ సైతం కరిగిపోతున్నాయని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు ఎండలకు భయపడి విద్యార్థులను పాఠశాలలకి పంపాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారన్నారు. జూన్ నెల వచ్చిన ఎండలు రోజురోజుకీ పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని దీని వలన విద్యార్థులు వడదెబ్బ తగిలి అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉన్నాదన్నారు. ఏప్రిల్ 24 నుండే సెలవులు ప్రకటించాల్సిన ఉండగా రాష్ట్ర ప్రభుత్వం 30 వరకు పాఠశాలలను కొనసాగించిందన్నారు. విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుక కూడా పాఠశాలల ప్రారంభం రోజే పూర్తిగా అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే పాఠశాల కమిషనర్ పాఠశాల సెలవు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా

# దారి తప్పిన నాలుగో సింహం..!

## అధికారులు మారుతున్నా మారని సిబ్బంది తీరు.. కేసుల నమోదులో జాప్యం..

విజయవాడప్రజాపాలన ప్రతినిధి: న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, వారు చెప్పే సమస్యలను పూర్తిగా విని, విచారించి చట్ట ప్రకారం తగు న్యాయం చేయాలని ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బందికి సమావేశాలు, రోల్ కాల్స్ ఏర్పాటు చేసి ఎన్నిసార్లు చెప్పినా వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. విజయవాడ నగరంలోని ఓ పోలీస్ స్టేషన్లో సిబ్బంది తీరు చాలా విడ్డూరంగా ఉందని, తమ సమస్యలు చెప్పుకోవడానికి, ఫిర్యాదులు ఇవ్వడానికి స్టేషన్ కి వెళ్తే క్రింది స్థాయి సిబ్బంది సక్రమంగా మాట్లాడటం లేదని, పై అధికారులతో మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా స్టేషన్ గ్రౌండ్ ఫ్లోర్ దగ్గరే వారిని అడ్డగించి పై అధికారులు ఎవరూ లేరు, సాయంత్రం రండి, రేపు రండి అని అక్కడ నుంచి పంపించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ స్టేషన్ ప్రారంభించినప్పటి నుంచి ఎంతమంది అధికారులు మారిన వారి మీద విమర్శలు తప్పడం లేదు. గతంలో ఇదే స్టేషన్లో ఎస్సైగా పనిచేసి సీఐ గా పదోన్నతి పొందిన అధికారినే ఆ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా నియమించారు. ఆయన బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అవుతుంది. అయినా సిబ్బందిలో ఎటువంటి మార్పు రావడం లేదని విమర్శలు వస్తున్నాయి. అక్కడి సిబ్బంది తీరు చట్ట వ్యతిరేకంగా ఉండటంతో ఆ స్టేషన్ పేరు వివాదాస్పదంగా మారింది. చట్ట ప్రకారం ఫిర్యాదు అందిన వెంటనే బాధితులకు ఎక్నాలెడ్జ్ మెంట్ ఇవ్వాలి. అంటే ఫిర్యాదు అందుకున్నట్లు రశీదు ఇవ్వాలి. కేసులు నమోదు చేసి ఎఫ్.ఐ.ఆర్ కాపీని బాధితులకు ఉచితంగా ఇవ్వాలి. కానీ అక్కడంతా'సపరేటు' . కేసులు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ మహిళ తన భర్త వదిలేయడంతో మరొక వ్యక్తితో మూడేళ్ళుగా సహజీవనం చేస్తుంది, అయితే ఆ వ్యక్తి తనకు ఇష్టం లేదని



చెప్పినా బలవంతంగా ఆమెను కొట్టి వ్యభిచారం చేయించేవాడని, వ్యభిచారం ద్వారా వచ్చే డబ్బులు కూడా అతనే వాడుకునేవాడని, ఆరోగ్యం బాగాలేదు ఇక మీదట వ్యభిచారం చేయనని చెప్పడంతో విచక్షణారహితంగా ఆమెను గాయపరిచి, విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఒంటి మీద రక్తపు గాయాలతో పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది. అయితే, సదరు మహిళకు ఫిర్యాదు ఇచ్చినట్లుగా రశీదు ఇవ్వకుండా, కేసు నమోదు చేయకుండా పది రోజుల పాటు ఆమెను స్టేషన్ చుట్టూ తిప్పారు. విషయం స్టేషన్ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. కేసు పెట్టి నెల రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఆమెకు ఎఫ్.ఐ.ఆర్ కాపీ ఇవ్వలేదని, అతని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇటీవల, ఓ ప్రేమ జంట ఇంటి నుండి బయటకు వెళ్లి స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. మా అమ్మాయి కనిపించడం లేదని అమ్మాయి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే, ఇద్దరూ మేజర్లు అవ్వడంతో ఇష్టపూర్వకంగా పెళ్లి చేసుకున్నామని చెబుతున్నా వినకుండా ఓ ఎస్.ఐ వారిని అసభ్యకరంగా దుర్భాషలాడి, బెదిరించారని వాపోయారు. ఈ ఎస్.ఐ గారికి పోలీస్ ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఇదే స్టేషన్లో ఏళ్ళ తరబడి ఉంటూ ఆయన సెక్టార్ కాకపోయినా అన్నిట్లో అంతా ఆయనే అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి..

గతంలో కూడా ఆయన తీరు మీద మీడియాలో పలు వార్తలు వచ్చినప్పటికీ, ఇంకా అక్కడే విధులు కొనసాగించడం గమనార్హం. ఆ స్టేషన్లో నమోదు చేస్తున్న గంజాయి కేసులలో కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అంతా ఆ ఎస్.ఐ ' బాబు' గారిదే అని సమాచారం.. విద్యార్థులని కూడా చూడకుండా చట్ట విరుద్ధంగా తప్పుడు కేసులు కట్టడం పట్ల కొంత మంది స్టేషన్ సిబ్బంది కూడా అసహనం వ్యక్తం చేయడం విశేషం.. ఇటువంటి ఘటనలు చాలా ఉన్నాయి..దీనికి కారణం ఏళ్ళ తరబడి కొంతమంది సిబ్బంది ఇదే స్టేషన్లో వుండటమేనని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు..

## యమ్ జె పి ప్రవేశ పరీక్ష లో న్యూ బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

### ఇంటర్ లో ప్రవేశానికి 13 మంది విద్యార్థులు ఎంపిక



టి మౌనిక, జె.ప్రవల్లిక, ఎస్ జ్యోతిర్మయి, బి శ్రావణి, డి అంజలి, కె దేవిశ్రీ, జి నరేష్, ఈ ప్రసాద్, యం స్వాతి, టి నందిని

టెక్కలి ప్రజాపాలన ప్రతినిధి: గత నెల 28న జరిగిన మహాత్మా జ్యోతిబాపులే జూనియర్ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలలో టెక్కలి న్యూ బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి సీట్లు పొందారని డైరెక్టర్ దేవాది శ్రీనివాసరావు తెలిపారు. 25 మంది పరీక్ష కు హాజరు కాగా , 13 మంది విద్యార్థులు ప్రథమ కౌన్సెలింగ్ లో సీట్లు సాధించారని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష లో విద్యార్థులు సాధించిన ఉత్తమ ర్యాంకులు తెప్పల మౌనిక స్టేట్ 68 వ ర్యాంక్ (యం.పి.సి), జుట్టు ప్రవల్లిక స్టేట్ 72వ ర్యాంక్ (బై.పి.సి), సతివాడ జ్యోతిర్మయి 103 వ ర్యాంక్ (యం.పి.సి), బమ్మిడి మౌనిక 136 వ ర్యాంక్ (యం.పి.సి), దీర్ఘాసి అంజలీ 260 వ ర్యాంక్ (బై.పి.సి) కనుగుల దేవిశ్రీ 263 వ ర్యాంక్ (బై.పి.సి) గేదెల నరేష్ కృష్ణ 294 వ ర్యాంక్ (యం.పి.సి), ఈగల ప్రసాద్ 323 వ ర్యాంక్ (యం.పి.సి), ముద్ద స్వాతి 434 వ ర్యాంక్ (యం.పి.సి), తామాడ నందిని 478 వ ర్యాంక్ (యం.పి.సి), ఎండ ధనుశ్రీ 480 వ ర్యాంక్ (బై.పి.సి) మునికోటి పవన్ కుమార్ 619 వ ర్యాంక్ (బై.పి.సి), బెండి మానస 878 వ ర్యాంక్ (యం.పి.సి), వట్టికుల్ల రేష్మ 1082 వ ర్యాంక్ (బై.పి.సి), మద్దు సుస్మిత 1514 వ ర్యాంక్ (యం.పి.సి) ఈ టాప్ ర్యాంకర్స్ అంతా ఈ నెల 15 వ బితేది లోగా రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జోయిన్ అవుతున్నారు. సీట్లు పొందిన విద్యార్థులను డైరెక్టర్ దేవాది శ్రీనివాసరావు మరియు కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు అభినందించారు.

## కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

### జీవో నెంబర్ 1,42 లను పూర్తిస్థాయిలో అమలుపరచాలి

### ఎఐఆర్ యస్ ఓ జిల్లా కార్యదర్శి ఆనంద్



విజయవాడప్రజాపాలన ప్రతినిధి: జీవో నెంబర్ 1,42 లను పూర్తిస్థాయిలో అమలుపరిచి,కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల,యాజమాన్యాల ఫీజుల దోపిడీని అరికట్టాలని,ఫీజులను నోటీస్ బోర్డులో పొందుపరచాలని అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన స్థానిక టియుసిఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్త మాంసాలతో వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యను దుకాణాల్లో సరుకుల్లాగా కేజీల ప్రకారం అమ్మకానికి పెట్టారని మండిపడ్డారు.అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆరోపించారు.విద్యా హక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కి పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ తదితర స్టడీ మెటీరియల్ అంతా ఆయా పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలని,బయట కొనుగోలు చేసిన పుస్తకాలు మా పాఠశాలలో ఉపయోగపడని,రూ.5 వేల నుండి రూ.8 వేలకు పైగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు 25 శాతం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తు వదిలి ప్రభుత్వ నిబంధనలను అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎఐఆర్ యస్ ఓ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు అనంతరం నంద్యాల డివిజన్ కార్యదర్శి గా పిచ్చికే లోకేష్ ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు అన్నదాన వితరణ



శ్రీకాకుళం ప్రజాపాలన ప్రతినిధి: :శ్రీకాకుళం లెప్పర్స్ కాలనీ లో కుష్టి వ్యాధిగ్రస్తులకు శనివారం మదర్స్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్టణానికి చెందిన అన్న దాత మహేష్ సహకారంతో సుమారు 40 మందికి అన్నదానం చేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యురాలు సుప్రజ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి సులభంగా అంటుకునే అంటు వ్యాధి కాదని, ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాధి అని వివరించారు. క్షయవ్యాధికి కారకమైన మైక్రో బాక్టీరియావల్ల కుష్టు వ్యాధి వస్తుందని చెప్పారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి చర్మ లేదా నరాల బయాప్సీ చేసి వ్యాధిని నిర్ధారించవచ్చని , వ్యాధిని అదుపుచేయుటకు యం.డి.టి మందులను ఆరోగ్య కార్యకర్తలు ఉచితంగా పంపిణీ చేస్తుండటం సంతోషకరమని, ఈ రోజు అన్నదాన సేవలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజ, సామాజిక కార్యకర్త నంది ఉమా శంకర్, సిక్కోలు సేవాసమితి సభ్యుడు పొడుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో 'గాయత్రి విద్యార్థుల" ప్రతిభ



శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళం – శనివారం రాజాం జిఎంఆర్ శ్రీ జిసిఎస్ ఆర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ కామ్ స్పిరిట్ 2.0 – 2023 లో రాష్ట్ర స్థాయి పోటీలు జరిగిన విషయం విదితమే. ఈ కాంపిటీటివ్ పోటీలలో శ్రీకాకుళం మునసబుపేట లో గల గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ కనపరిచి అవార్డులను గెలుచుకున్నారని, ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు ఒక ప్రకటన తెలిపారు. ఈ పాటీలు కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగాల విద్యార్థులకు నిర్వహించారని, పిపిటి, జూమ్, క్విజ్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులను అందుకున్నారని తెలిపారు. నితిన్, సాహిత్య, అనూష, ఆశాలత, సోనాలి, శ్రీలిఖిత, ఉషారాణి, కిరణ్, హేమంత్ దిలీప్ లు విజేతలుగా నిలిచారని, మొత్తం 21 కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని జీఎం ఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారన్నారు. అనంతరం మాట్లాడుతో పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలవాలంటే కళాశాల అధ్యాపకులు సూచనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. గురజాడ విద్యాసంస్థల అధినేత జివి.స్వామినాయుడు, మేనేజిమెంట్ విభాగాధిపతి వంగ మహేష్, సీనియర్ అధ్యాపకులు తర్ర బాలాజీ, తదితరులు గెలుపొందిన విద్యార్థులను, తల్లి తండ్రులను అభినందించారు.

## 10 కిలోల విదేశీ బంగారం పట్టివేత..ఇద్దరు అరెస్ట్



నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి: అక్రమంగా విదేశీ బంగారాన్ని తరలిస్తున్న ఇద్దరిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పట్టుకుని వారి వద్ద నుంచి 10 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు..నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం టోల్ప్లాజా వద్ద అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. అధికారులకు అందిన సమాచారం మేరకు కారును తనిఖీ చేయగా సీటు కింద దాచిన 7.798 కిలోల విదేశీ బంగారాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.కారులో ఉన్న ఇద్దరుఅనుమానితులను పోలీసులు విచారించారు. వారు అందించిన సమాచారం మేరకు హైదరాబాద్లో మరో డీఆర్ఐ బృందం తనిఖీలు చేపట్టి 2.471 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. బంగారాన్ని తరలిస్తున్న ఇద్దరు క్యారియర్లతో పాటు ఒక రిసీవర్ను పట్టుకుని జ్యుడిషియల్ రిమాండ్కు తరలించినట్లు వారు వెల్లడించారు..



# వరుసగా బాలయ్యకి స్టన్నింగ్ వర్క్ ఇస్తున్న థమన్.!



మన టాలీవుడ్ లో కొన్ని ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ లు ఎప్పుడూ కూడా కాస్త స్పెషల్ గానే ఉంటాయి. మరి అది దర్శకుడు హీరో, దర్శకుడు సంగీత దర్శకుడు అలాగే హీరో సంగీత దర్శకుడు కాంబోస్ కూడా ఉన్నాయి. మరి ఇలాంటి క్రేజీ కాంబినేషన్స్ లో అయితే సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సహా టాలీవుడ్ మాస్ నందమూరి బాలకృష్ణ కూడా ఒకరు. మరి బాలయ్య కి మొదటిసారి "డిక్టేటర్" కి వర్క్ చేసిన థమన్ అప్పుడే సాలిడ్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ సహా ఆల్బమ్ ని ఇచ్చాడు. ఇక అఖండ తో అయితే ఊహించని ఆల్బమ్ మరియు ట్రాన్స్ లోకి తీసుకెళ్లిపోయే స్కోర్ అందివ్వగా నెక్స్ట్ వీరసింహా రెడ్డి సినిమాకి కూడా స్టన్నింగ్ మ్యూజిక్ ని అందించాడు. దీనితో ఇక బాలయ్య సినిమా అంటే థమన్ విషయంలో ఎలాంటి డౌట్ పెట్టుకోనక్కర్లేదు అని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యిపోయారు. ఇక వీటి తర్వాత చేస్తున్న హ్యాట్రిక్ సినిమానే "భగవంత్ కేసరి" కాగా దీనిపై కూడా ఎలాంటి డౌట్స్ ఫ్యాన్స్ లో లేవు. మరి ఆ అంచనాలకి తగ్గట్టుగానే ఈ చిత్రం టీజర్ లో మరోసారి థమన్ తన ఫ్యాన్ బాయ్ మ్యూజిక్ ని అందించాడు. దీనితో మరోసారి థమన్ వర్క్ విషయంలో మాత్రం ఫ్యాన్స్ సహా మ్యూజిక్ లవర్స్ కూడా ఇంప్రెసివ్ గా ఫీల్ అవుతున్నారు.

# పవన్ "ఓజి" లో ఈ ఫేమస్ యంగ్ నటుడు.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. పవన్ శరవేగంగా కంప్లీట్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ రీసెంట్ గానే మూడో షెడ్యూల్ స్టార్ట్ చేసుకుంది. ఇక ఇదిలా ఉండగా ఈ షెడ్యూల్ తో అయితే ఓ యంగ్ అండ్ ఫేమస్ నటుడు ఈ సినిమాలో ఉన్నట్టుగా తెలుస్తోంది. మరి నటుడు ఎవరో కాదు తన బేస్ వాయిస్ తో అటు తమిళ్ సహా మన తెలుగు ఆడియెన్స్ లో కూడా మంచి ఫేమ్ ఉన్న నటుడు అర్జున్ దాస్ అట. మరి ఈ నటుడు ఓజి సెట్స్ లో జాయిన్ అయ్యినట్టు గా కొన్ని ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలాగే ఇతని వాయిస్ లో పవన్ పై సరైన ఎలివేషన్ పడితే నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది అని పవన్ ఫ్యాన్స్ మరింత ఎగ్జైట్ అవుతున్నారు.

# తమ ప్రేమ అప్పుడే మొదలైందన్న లావణ్య..!



ఎప్పటి నుంచో జరుగుతున్న ప్రచారానికి తాజాగా తెరపడింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి ల ఎంగేజ్మెంట్ అంగరంగ వైభవంగా జరిగింది. వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లి చేసుకుంటారు అంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. అయితే ఈ విషయంపై ఏనాడు వరుణ్ కానీ లావణ్య గానీ ఏనాడు స్పందించలేదు. కానీ డైరెక్ట్ గా ఎంగేజ్మెంట్ చేసుకొని ఆ ఫోటోలు షేర్ చేసి అందరికీ తమ ప్రేమను కన్ఫామ్ చేశారు. వీరిద్దరి ప్రేమ పెళ్లి విషయంపై ఈ మధ్యకాలంలోనే వార్తలు వచ్చాయి. కానీ వీరి ప్రేమ ఎప్పుడో మొదలైంది. వీరిద్దరి మొదటి సినిమా 2017లో విడుదల అయ్యింది. కానీ మూవీ షూటింగ్ 2016లోనే మొదలైంది. ఇక వీరిద్దరి ప్రేమ కూడా ఆ సమయంలోనే మొదలైందట. ఈ విషయాన్ని లావణ్య తాజాగా తెలియజేసింది. తమ ప్రేమ 2016లో ప్రారంభమైందని శాశ్వత ప్రేమను కనుగొన్నాను అని అంటూ తన ఎంగేజ్మెంట్ ఫోటోల కింద ఆమె షేర్ చేయడం గమనార్హం. వారిద్దరూ ఎంగేజ్మెంట్ ఉంగరాలతో పాటు ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోలను ఆమె షేర్ చేయడం విశేషం. కాగా ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ జంటకు నెట్టింట శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు. మీ జంట జీవితాంతం ఇలా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా వీరి ఎంగేజ్మెంట్ ఘనంగా కుటుంబసభ్యుల మధ్య జరిగింది. మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైనట్లు తెలుస్తోంది. కాగా వరుణ్లావణ్య లు చాలా సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నా ఎక్కడ బయటకు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడటం విశేషం. కాగా వరుణ్ లావణ్యలకు మిస్టర్ మూవీ సమయంలో పరిచయం ఏర్పడింది. 2016లో తెరకెక్కిన ఈ సినిమాకి శ్రీనువైట్ల దర్శకత్వం వహించారు. ఈ మూవీ సమయంలోనే వీరి మధ్య ప్రేమ చిగురించిందని తెలుస్తోంది. ఇక లావణ్య ఉత్తరప్రదేశ్ కి చెందిన యువతి కాగా అందాల రాక్షసి సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ రెండు సినిమాలు చేస్తున్నారు. అందులో ఒకటి... ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో 'గాండీవదారి అర్జున'. మరొకటి... ఏవియేషన్ థ్రిల్లర్. దానిని సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం బుడాపెస్ట్ సిటీలో ప్రవీణ్ సత్తారు యాక్షన్ థ్రిల్లర్ సినిమా షూటింగ్ చేస్తున్నారు.

# మలయాళి సెన్సేషనల్ ముద్దుగుమ్మ టాలీవుడ్ ఎంట్రీ కన్ఫర్మ్



హృదయం... డియర్ ఫ్రెండ్.. జయ జయ జయ హే చిత్రాలతో మలయాళ సినీ ప్రేమికులనే కాకుండా సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకులను అలరించిన ముద్దుగుమ్మ దర్శన రాజేంద్రన్. ఈమె సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో సెన్సేషన్ అనడంలో సందేహం లేదు. ఈ మధ్య కాలంలో మలయాళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈమెకు నటించే ఆఫర్లు వస్తున్నాయి. ఈ మలయాళి ముద్దుగుమ్మ తెలుగు లో ఎంట్రీకి సిద్ధం అయ్యింది. ఇటీవలే అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా సినిమా బండి ఫేమ్ కాంద్రేగుల ఒక సినిమా రూపొందబోతున్నట్లుగా ప్రకటన వచ్చింది. ఇప్పుడు ఆ సినిమాలో దర్శన రాజేంద్రన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా అధికారికంగా ఈ ఫోటోతో క్లారిటీ ఇచ్చారు. విభిన్నమైన చిత్రంగా నిలిచిన 'సినిమా బండి' తో దర్శకుడిగా మంచి పేరును సొంతం చేసుకున్న కాంద్రేగుల ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ సినిమాను రూపొందించేందుకు సిద్ధం అయ్యాడు. హీరోయిన్స్ ఇద్దరు ఈ సినిమాలో కనిపించబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. అనుపమ పరమేశ్వరన్ మరియు దర్శన రాజేంద్రన్ ఇద్దరు కూడా టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్స్. కనుక ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవ్వడం ఖాయం. ఇక ఈ సినిమా లో మలయాళి నటుడు కీలక పాత్రలో నటించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇద్దరు హీరోయిన్స్ నటిస్తున్న నేపథ్యం లో ఇది ఉమెన్ సెంట్రిక్ మూవీ అయ్యి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా గురించి ఇతర అప్డేట్స్ ఏమీ లేవు. త్వరలోనే అన్ని వివరాలను వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. సినిమా బండి యొక్క ఎగ్జిక్యూటివ్ గా వ్యవహరించిన విజయ్ డొంకాడ ఈ సినిమాను నిర్మించబోతున్నారు.

# స్టైలిష్ స్లిమ్ లుక్ లో మోక్షజ్ఞ.. ఎంట్రీకి సిద్ధమేనా?




నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీ పరిశ్రమలో ప్రముఖ హీరోగా పరిచయం కాబోతున్నట్లు వార్తలు అయితే వస్తున్నాయి. ఆయన త్వరలో సినీ రంగ ప్రవేశం చేయనున్నట్లు ఇప్పటికే టాలీవుడ్ వర్గాల్లో వార్తలు గుప్పుమంటున్నాయి. అయితే ఎంత ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ... టాలెంట్ లేకపోతే ఇండస్ట్రీలో నిలబడలేరు. టాలెంట్ తో పాటు.. చూడటానికి కాస్త అందం కూడా ఉండల్సిందే. అయితే నిన్న మొన్నటి వరకు మోక్షజ్ఞ... బొద్దుగా ఉండే వాడు. ఇప్పుడు ఒక్కసారిగా స్లిమ్ లుక్ లోకి మారిపోయాడు. మోక్షజ్ఞ స్టైలీష్ లుక్ లో దర్శనం ఇచ్చాడు. ఇతని లుక్ కు నెటిజన్స్ అయితే ఫిదా అయిపోతున్నారు. మరో యంగ్ సింహం వచ్చేస్తుందని అంటున్నారు. మోక్షజ్ఞ తన స్నేహితులతో కలిసి కనిపించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. స్లిమ్గా కనిపించడమే కాకుండా హ్యాండ్సమ్ లుక్ లో కూడా ఉన్నాడు. నందమూరి కుటుంబ వారసుడిగా ఎంట్రీ ఇవ్వనున్న మోక్షజ్ఞ.. అందరి అంచనాలను సైతం అందుకోవాలి. అందుకోసమే ఇలా స్టైలీష్ లుక్ లోకి మారిపోయారని తెలుస్తోంది. ఇక లెజెండరీ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో తెరకెక్కిన ఆదిత్య 369 సినిమా ఎంత హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమా బాలకృష్ణ కెరియర్ లో గుర్తుండి పోయే సినిమా. ఆయనకు మంచి పేరును తీసుకువచ్చింది. అయితే ఈ సినిమాను సీక్వెల్ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. ఆదిత్య 999 పేరుతో మోక్షజ్ఞను లెజెండరీ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాసరావు ఇండస్ట్రీకి హీరోగా పరిచయం చేస్తాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. ప్రస్తుతానికి అయితే మోక్షజ్ఞ... ఆదిత్య 369 సిక్వేల్ లో చేస్తాడా లేదా అనేది క్లారిటీ లేదు. మరి ఇంకా ఏదైనా సినిమా చేస్తాడా అనే విషయంపై ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. అయితే ఆయన అరంగేట్రంపై గందరగోళం ఇంకా కొనసాగుతోంది. మరోవైపు మోక్షజ్ఞ తన తండ్రి వారసత్వంతో పాటు.. అభిమానుల అంచనాలను అందుకోవాడనికి ప్రయత్నాలు మొదలు పెట్టాడు. అందులో భాగంగానే స్లిమ్ గా మారినట్లు తెలుస్తోంది. అతని టాలీవుడ్ ఎంట్రీ కోసం ప్రేక్షకులు అభిమానులు అయితే ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# క్రేజీ.."సలార్", "యానిమల్" ట్రీట్ ఒకేసారి.?




ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర భారీ అంచనాలు ఉన్న లేటెస్ట్ చిత్రాల్లో అయితే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న అన్ని సినిమాలు కూడా ఓ రేంజ్ లో హైప్ ఉండగా ఈ సినిమాల్లో లేటెస్ట్ గా "ఆదిపురుష్" అనే భారీ చిత్రం రిలీజ్ కి సిద్ధంగా ఉండగా ఈ సినిమా జూన్ 16న అయితే గ్రాండ్ ట్రీట్ కి రెడీ అవుతుంది. ఇక ఈ చిత్రంతో అయితే ప్రభాస్ నటిస్తున్న సెన్సేషనల్ మాస్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" టీజర్ అయితే అటాచ్ చేసి రిలీజ్ చేస్తారని సాలిడ్ బజ్ ఉంది. ఇక దీనితో పాటుగా అయితే ఆదిపురుష్ తో బాలీవుడ్ నుంచి మోస్ట్ అవైటెడ్ గా ఉన్న మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ "యానిమల్" టీజర్ కూడా అటాచ్ చేస్తున్నారు అంటూ రూమర్స్ వినిపిస్తున్నాయి. అలాగే రెండు సినిమాలకి కూడా ప్రభాస్ తో లింకప్ ఉంది కాబట్టి ఈ క్రేజీ మూవ్ అయితే ఆశించవచ్చు. ఒకవేళ నిజం అయితే మాత్రం ఆదిపురుష్ తో పాటుగా మూవీ లవర్స్ కి ఆరోజు పండగే అని చెప్పాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com